# ఎవరి ఋణం ఎంత?

రాజస్థాన్‌లోని ఛత్రిగ్రామంలో తన భర్త ప్రభుత్వోగం చేస్తున్న రోజులలో తన యింట్లో పనిచేస్తున్న రుకియా వయసు సుమారు 26 సం॥లు రుకియా ఐదవ సంతానంగా ఆడపిల్ల జన్మిచింది. మగ బిడ్డ జన్మిస్తాడని ఆశించిన రుకియాకి మరలా ఆడపిల్ల జన్మించేసరికి, ఆ పిల్లని పురిటిలోనే చంపేయమని అత్తగారి వేధించసాగింది. సరిగ్గా అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఎవరో తలుపుపై నెమ్మదిగా చప్పుడు చేస్తున్న శబ్దానికి తెలివచ్చిన తన భర్త, తీరా తలుపు తీసి చూసేసరికి పురిట్టిబట్టల్లో రుకియా, ఆమె భర్త సాబు రుకియా చేతిలో పసిబిడ్డ. అమ్మా మీరు రేపు ఆంధ్రా వెళ్లిపోతున్నారు గదా నా బిడ్డని కూడా మీతో తీసుకొనిపోండి యిక్కడ ఉంటే దీన్ని మా అత్త చంపేస్తారనీ రాజస్థానీ భాషలో వేడుకొంటుంది. మా వారివైపు చూసాను. మాకు అసలే సంతానం లేక మానసిక దిగులుతో ఉన్న రోజులవి, మా వారు రఘునాధ్‌గారు నావైపు చూసి లక్ష్మీ సరే అన్నారు. ఒక్కసారి నా గుండెల్లో వేయి కాంతులు వెలిగాయి. ఎంతో అబ్బురంగా రుకియా చేతుల్లోని పసికందుని నాచేతుల్లోకి తీసుకొన్నాను. గుండెలకు హత్తుకొన్నాను. రుకియా తన బిడ్డని ముద్దులు పెట్టుకొని కన్నీళ్ళుతో నిలబడిపోయింది. ఈ లోగల మావారు లోపలకి వెళ్ళి వెయ్యి రూపాయలు తీసుకొని వచ్చి రుకియా చేతిలో పెట్టి ఖర్చులకు ఉంచుకో అన్నారు. కడుపేదరికంలో ఉన్న రుకియా కాదనలేదు. నేను బ్రతికి ఉంటే ఎప్పుడైనా ఒకసారి వచ్చి నా బిడ్డను చూస్తానని తన రాజస్థానీ బాషలో చెప్పి నాకు, మా వారికి నమస్కరిస్తూ వెనుదిరిగిపోయిన ఆ దృశ్య ఘడియలింకా నా కన్నుల్లో మెదుల్తానే ఉన్నవి. సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం మాటలు. ఆ తరువాత అమెరికాలో స్థిరపడిన తన ముద్దుల బిడ్డ, రాజస్థానీ అనే పేరు ఎందుకు పెట్టావని అడిగేది. నీవు లేక లేక రాజస్థాన్‌లో అనేక దేవుళ్ళ ఆశీస్సులతో జన్మించినందున నిన్ను ముద్దుగా రాజస్థానీ అని పిలవడం. ఆ పేరే నీకు నిశ్చయమై పోయింది అని తను చెప్పడం జరిగింది.

కాని ఈ మధ్య తన అంతరాత్మ తిరగబడుతుంది. తన కూతురికి ఆమె జన్మ రహస్యం చెప్పాలని తన అంతరాత్మ ప్రబోధిస్తుంది. అమెరికాలో మెడిసిన్ చదివిన తన కూతురుని వెంట బెట్టుకొని ఇండియాలోని చుట్టాలను చూచి పోదామని ఇండియా వచ్చి తన కూతురుని వెంట బెట్టుకొని రాజస్థాన్‌లో ఛత్రీ గ్రామానికి బయలుదేరింది లక్ష్మి.

ఛత్రీ గ్రామం చాలా మారిపోయింది. పెద్దపట్టణంగా మారింది. రుకియా కోసం ప్రయత్నించింది సమాచారం దొరకలేదు. రుకియాకి ఒకనాడు తన భర్త తీసిన రుకియా ఫొటోని అక్కడి లోకల్ టి.వి.లో చూపించి రుకియా సమాచారం చెప్పిన వారికి తగిన బహుమతి ఇస్తామని ప్రకటించింది.

రెండవరోజు రాత్రి లాడ్జిలో నిద్రిస్తుండగా తలుపుపై శబ్దం విన్పించింది. అదే శబ్దం ఇరవై ఐదు సంవత్సరాల క్రితం శబ్దం. ఒక్కసారిగా లక్ష్మి లేచి వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా పెద్ద వయసులో ఉన్న రుకియా, రుకియా భర్త సాబు ఒకరిలో ఒకరు చూస్తూండగా కళ్ళలో కన్నీటి భాష్పాలు. రుకియా గదిలోకి చూస్తుంది. ఎంత అరాటం, తన బిడ్డని చూచుకొనాలనే ఆరాటం తల్లి గుండెల్లో ఉప్పెనా ఉద్భవిస్తుంది. ఇది జన్మనిచ్చిన ప్రతి తల్లికి ఉంటుంది. మంచంపై నిద్రిస్తున్న తన కుతురుని దూరం నుండి చూస్తునే ఉంది రుకియా, “ఆవో అందర్ ఆవో” అన్న నా మాటలకు రుకియా, అమె భర్త సాబు, వారి కూడా నలుగురు ఆడవాళ్ళు లోపలికి వచ్చారు. తను వెళ్ళి కూతురుని లేపింది. ఎవరు వీళ్ళు అంటూ కూతురు తనవైపు చూచింది. అప్పటికే మూగబాధతో గొంతుకు పూడుకొని పోగా లక్ష్మీ వాళ్ళను చూసి ఈమె నీకు జన్మనిచ్చిన తల్లి, ఇతను నీ తండ్రి సాబు, వీళ్ళు అంటూ ఉండగా రుకియా కలుగజేసుకొని వాళ్ళు తన కూతుళ్ళని చెప్పింది. ఒక్కసారిగా ఏర్పడిన ఈ హఠాత్పరిణామానికి రజనీ అని ముద్దుగా పిలుచుకొనే రాజస్థానీ నిర్ఘాంతపోయింది. ఈమె తనకు జన్మనిచ్చిన తల్లీ, ఈయన తన అసలు తండ్రి. రుకియా ఒక్కసారిగా చేతులు చాపి అమ్మా అంటూ ఉండగా రజనీ రుకియా చేతుల్లోకి యిమిడి పోయింది. తల్లి కూతుళ్ళు ఏడుస్తూనే ఉన్నారు.